ప్రజాశక్తి

శుక్రవారం 30 ఆగస్టు 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

మాతృభాష తెలుగును
భావితరాలకు అందించాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మాతృభాష తెలుగు ప్రాశస్త్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి భావితరాలకు అందించాలని కలెక్టర్ జె.వెంకటమురళి చెప్పారు. తెలుగు భాష దినోత్సవం గురువారం స్థానిక తహ శీల్దార్ కార్యాలయంలో జరిగింది. తెలుగు తల్లి విగ్రహానికి జిల్లా కలెక్టర్ వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కలిసి పుష్పమాలలతో ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం చెరుకుపల్లికి చెందిన కవి రామస్వామిరెడ్డిని కలెక్టర్, శాసనసభ్యులు ఘనంగా సత్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు భాష ప్రాముఖ్యతను ప్రజలంతా తెలుసుకోవాలని చెప్పారు. వ్యవహారిక భాష లోనే రచనలు ఉండాలని గిడుగు రామ మూర్తి పంతులు విశేషంగా కషి చేశారన్నారు. 1863 సంవత్సరంలో ఆయన చేపట్టిన ఉద్యమంతోనే అన్ని రచనలు తెలుగు భాషలోకి వచ్చాయ న్నారు. చోళుల కాలంనాటి దేవాలయాలు బాపట్లలో ఉండడం, బౌద్ధ స్తూపాలు, చారిత్రక సంపదలను స్పశిస్తూ బాపట్ల జిల్లాపై ప్రత్యేక



తెలుగుతల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ వెంకటమురళి, ఎమ్మెల్యే నరేంద్రవర్మ

గేయాన్ని తయారు చేయాలని కలెక్టర్ తెలి పారు. బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేం ద్రవర్మ మాట్లాడుతూ తెలుగుభాష ఔన్నత్యాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. అనంతరం ఫారం ఫర్ బెటర్ బాపట్ల సంస్థ ప్రతినిధులు జిల్లా కలెక్టర్, శాసనసభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో రవీందర్, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల అధ్యక్షులు సాయిబాబా పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థినిపై అత్యాచారం

కేసు నమోదు చేసిన పోలీసులు

7లో

'ఉపాధి'ని కాపాడుకోనేందుకు..
ఉద్యమించాలి

- రాష్ట్రంలోనే భూమి లేని నిరుపేదలు ఎక్కువ..
- దేశంలో దళిత, గిరిజనులపై దాడులు పెరిగాయి..
- వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత అధ్యక్షులు విజయరాఘవన్
- ఒంగోలులో సంఘం రాష్ట్ర విస్తృత సమావేశాలు ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

దేశంలో 24 కోట్ల మంది ఆధారపడి ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పాలకులు నాశనం చేస్తున్నారని, దీన్ని కాపాడుకునేందుకు గ్రామీణ స్థాయిలోనే వ్యవసాయ కార్మికులు దళాలుగా ఏర్పాటై ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత అధ్యక్షులు ఎ.విజయ రాఘవన్ పిలుపునిచ్చారు. కూలీలను ఐక్యం చేసి చట్టాన్ని కాపాడుకునేలా వ్యవసాయ కార్మిక సంఘం సంఘం పనిచేయాలని



సమావేశాల ప్రారంభం సందర్భంగా సంఘం జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

సూచించారు. గురువారంనాడు ఒంగోలులోని కాపుకళ్యాణమండపంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమావేశాలు ప్రారంభ మయ్యాయి. ముందుగా సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమర వీరులకు నివాళులర్పిస్తూ.. మౌనం పాటించారు. సమావేశంలో విజయరాఘవన్ ప్రసంగిం చారు. దేశంలో భూమి లేని 2లో



అమరవీరులకు నివాళులర్పిస్తూ.. మౌనం పాటిస్తున్న నాయకులు

బాలల హక్కులు కాపాడాలి

- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చర్యలు
- నోబెల్ అవార్డు గ్రహీత కైలాష్ సత్యార్థి
- 'బంగారు బాల్యం' కార్యక్రమం ప్రారంభం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నోబెల్ అవార్డు గ్రహీత కైలాష్ సత్యార్థి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బాలల హక్కులు కాపాడాలని, సమా జంలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని నోబెల్ బహు మతి గ్రహీత, బాలల హక్కుల కార్యకర్త కైలాష్ సత్యార్థి పేర్కొన్నారు. ఒంగోలు రిమ్స్ ఆడిటోరి యంలో గురువారం బాలల హక్కులపై 'బంగారు బాల్యం' పేరుతో జిల్లా యంత్రాంగం నిర్వహించిన ప్రత్యేక వర్క్‌షాప్‌లో నోబెల్ బహుమతి గ్రహీత, బాలల హక్కుల కార్యకర్త కైలాష్ సత్యార్థి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పాల్గొన్నారు. తొలుత ఒంగోలు కలెక్టరేట్‌కు చేరుకున్న కైలాష్ సత్యార్థికి కలెక్టర్ తమీమ్ అన్సారియా, జేసీ ఆర్.గోపాలకృష్ణ ఘన స్వాగతం పలికారు. కలెక్టరేట్ ఆవరణలో కైలాష్ సత్యార్థి మొక్కను నాటాను అనంతరం రిమ్స్ ఆడి టోరియంలో జరిగిన వర్క్ షాప్‌లో బాలల బంగారు భవి ష్యత్ వైపు ప్రకాశం జిల్లా 100 శాతం సాధన దిశగా కాన్సెప్ట్‌తో రూపొందించిన పోస్ట ర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కైలాష్ సత్యార్థి మాట్లాడుతూ బం గారు బాల్యం కార్యక్రమం లక్ష్యాన్ని సాధించేలా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. జీవితంలో ఎదగాలంటే చదువు అత్యంత అవసరమని స్పష్టం చేశారు. బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా తాను 25 సంవత్సరాల కాలంలో సుమారు 150 దేశాలలో పర్యటించానన్నారు.



మాట్లాడుతున్న కైలాష్ సత్యార్థి

రాష్ట్ర సాంఘిక సంక్షేమం, వయో వృద్ధులు, వికలాంగులు, సచివాలయాల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ బాలల హక్కులు, బాల కార్మికుల విముక్తి కోసం, బాలల సంక్షేమం, అభివద్ధి కోసం కషి చేస్తున్న నోబెల్ గ్రహీత కైలాష్ సత్యార్థిని ఈ కార్యక్రమానికి ఆహ్వా నించడం పట్ల కలెక్టర్‌ను మంత్రి అభినందించారు. ఎవరైనా ప్రత్యేక పరి స్థితుల్లో వున్న పిల్లలను గుర్తించి వారికి విద్యను అం దించాల్సిన అవసరం ఉం దన్నారు. ఇంటర్మీ డియట్ తరువాత చాలా మంది ఆడపిల్లలకు వివాహాలు చేస్తున్నారన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శింగ రాయకొండలో డిగ్రీ కళాశాలను కూడా ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. అనురాగం అనే కార్యక్ర మాన్ని తీసుకొచ్చి తల్లిదండ్రులు లేని వారికి కూడా వసతిగహాల్లో భోజన వసతి కల్పిస్తున్న ట్లు మంత్రి వివరించారు. జిల్లాలోనే బంగారు బాల్యం అనే పేరుతో 2లో



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో దామచర్ల, మేయర్ సుజాత, టిడిపి, జనసేన కార్పొరేటర్లు

ఒంగోలులో
అభివృద్ధి పనులు చేపట్టండి..

- సిఎం నారా చంద్రబాబునాయుడు
- ముఖ్యమంత్రిని కలిసిన మేయర్, కార్పొరేటర్లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలో అభివృద్ధి పనులు చేపట్టి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒంగోలు మేయర్, కార్పొరేటర్లకు దిశానిర్దేశం చేశారు. ఒంగోలు నగర అభివద్ధి టిడిపితోనే సాధ్యమని 10 రోజుల క్రితం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సమక్షంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ (బుజ్జి), పలువురు వైసిపి కార్పొరేటర్లు టిడిపిలో చేరిన సంగతి తెలిసిందే.. ఎమ్మెల్యే దామచర్ల ఆధ్వర్యంలో మేయర్, కార్పొరేటర్స్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ఎవరికీ ఇబ్బందులు లేకుండా అందరిని కలుపుకొని పోవాలని ఎమ్మెల్యే దామచర్లకి సూచించారు. ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ నగర అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్ర హామీ మేరకు నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కార్పొరేటర్లు దాచర్ల రమణయ్య, గుట్లపల్లి మస్తానమ్మ, సంద్రపాటి వర్డ్సవర్త్, అంబూరి శ్రీనివాసులు, టి.రవితేజ, చింతపల్లి గోపి చంద్, జనసేన కార్పొరేటర్ మలగా రమేష్‌తో పాటు మహిళా కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న ట్రాక్టరు స్వాధీనం

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

మండలంలోని చదలవాడ సమీపంలో గుండ్లకమ్మ బ్రిడ్జి పరీవాహక ప్రాంతంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టరును ఎస్ఐ బి.శ్రీకాంత్ గురువారం సీజ్ చేసారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవన్నారు. గుండ్లకమ్మ బ్రిడ్జి పరీవాహక ప్రాంతంలో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో పరిశీలించి ట్రాక్టరు సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు. ప్రభుత్వం గుర్తించిన ఇసుక రీచ్‌ల నుండి మాత్రమే ఇసుకను తీసుకెళ్లాలన్నారు. రీచ్‌ల నుండి తీసుకెళ్లే ఇసుకకు రశీదులు తప్పకుండా ఉండాలని ఎస్ఐ తెలిపారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యానికేతన్ విద్యార్థులు

అత్యాచారాలను నిరసిస్తూ ర్యాలీ

ప్రజాశక్తి-చీమకుర్తి

వైద్యవిద్యార్థినిపై అత్యాచార ఘటనను నిరసిస్తూ గురువారం స్థానిక విద్యానికేతన్ పాఠశాల నుంచి ఆర్టీసి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అత్యాచార ఘటనను ఖండిస్తూ నినాదాలు చేశారు. ఫ్లకార్డులు ప్రదర్శించారు. ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి.రవీంద్రబాబు, పిఈటిలు కోటేశ్వరరావు, కె.వెంకట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడాదినోత్సవం సందర్భంగా పిఈటి కె.వెంకట్ ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

బాలల హక్కులు కాపాడాలి

(మొదటి పేజీ తరువాయి)

వినూత్నంగా ప్రారంభించిన కార్యక్రమాన్ని గ్రామస్థాయి కమిటీలన్నీ అంకితభావంతో పని చేసి.. ప్రకాశం జిల్లాను బంగారు బాల్యం, బంగారు ప్రకాశం అనే విధంగా ముందుకు తీసుకుపోవాలని సూచించారు.

బాలల సమగ్రాభివృద్ధికి కృషి

నిరాదరణకు గురైనన బాల బాలికలకు మంచి భవిష్యత్ కల్పించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో జిల్లాలో 'బంగారు బాల్యం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. బాలల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిని ఇస్తున్న కైలాష్ సత్యార్థి కార్యక్రమానికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో పిల్లలను కేంద్ర బిందువుగా కలిగి ఉన్న వాటాదారులందరినీ కలుపుకొని సమగ్ర అభివద్ధిని నిర్ధారిస్తామన్నారు. ఎస్‌పి ఎ.ఆర్ దామోదర్ మాట్లాడుతూ పిల్లలు స్కూల్‌కు వెళ్లేలా చేయడం, వారికి తగిన గుర్తింపు ఇవ్వడం, వారి హక్కులను పరిరక్షించడం అందరి భాద్యతన్నారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణతో పాటు బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేలా చర్యలు తీసుకోవాలని, అందులో భాగంగా పోలీసు శాఖల తమ వంతు కషి చేస్తుందన్నారు. బాల కార్మికుల నిర్మూలనలో భాగంగా ఈ నెల ఒకటి నుండి నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో గుర్తించి.. స్కూల్‌లో చేర్పించబడిన బాలలను నోబెల్ అవార్డు గ్రహీత కైలాష్ సత్యార్థి, మంత్రి డిబివి స్వామి, కలెక్టర్ ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాల కష్ణ, శిశు సంక్షేమ శాఖ పీడీ కె.మాధురి, చదలవాడ పశు ఉత్పత్తి క్షేత్రం ఉప సంచాలకులు డాక్టర్ బి. రవి కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సమావేశం

- తీర్మానం లేకుండా ట్యాంకర్ల తోలకంపై సర్పంచుల ఆగ్రహం - పలు సమస్యలపై అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-తర్లుపాడు

తర్లుపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి అధ్యక్షతన గురువారం జరిగిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ప్రజా ప్రతినిధులు సభ దృష్టికి తెచ్చిన సమస్యల పట్ల సంబంధిత అధికారులు పొంతనలేని సమాధానాలు ఇవ్వటంతో ఆవేదన వ్యక్తం చేశారు. గత సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలు పరిష్కారం కాలేదని ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ తీర్మానం లేకుండానే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం ఏమి టంటూ సర్పంచులు నిలదీశారు. జగన్నాథపురంలో జల జీవన్ మిషన్ పనులు చేపట్టాలని సర్పంచ్ వెంకట్ రెడ్డి కోరారు. కేతగుడిపిలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, ఎస్సీ కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మిం చాలని, బుడ్డపల్లిలో జల జీవన్ పనులు పూర్తి చేయాలని సర్పంచ్ పెద్ద మస్తాన్ కోరారు. పోతలపాడులో తీవ్ర నీటి ఎద్దడి ఉందని, ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నా సరిపోవడం లేదని సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. తాడివారిపల్లిలో పైపులు లీక్ అవుతున్నాయని సర్పంచ్ జాన్‌రత్నం తెలిపారు. కంభం నుండి కలుజువ్వలపాడు మీదుగా పొదిలికి, మార్కాపురం నుండి గజ్జల కొండ వరకు బస్సును ఏర్పాటు చేయాలని, ప్రయాణికులు బస్సు లేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అనంతరం ఎంపీడీవో ఎస్.నరసింహులు మాట్లాడుతూ అధికారులంతా సమన్వయంతో పనిచేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెన్న ఇందిరా, సూపరింటెండెంట్ బి.చంద్రశేఖర్, పలు శాఖల మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమస్యలపై అధికారులను ప్రశ్నిస్తున్న సర్పంచులు

'ఉపాధి'ని కాపాడుకొనేందుకు ఉద్యమించాలి..

(మొదటిపేజీ తరువాయి)

వ్యవసాయ కూలీలు గానీ, పేదలు గానీ ఇప్పటికి 47 శాతం మంది ఉంటే రాష్ట్రంలో 54 శాతం మంది ఉన్నారని పేర్కొన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఇక్కడే ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించారు. కేరళలో భూమి, ఇళ్లస్థలాల సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారాలు చేయడం జరిగిందని గుర్తుచేశారు. కేంద్ర విధానాల వల్ల పేదల జీవన ప్రమాణాలూ తగ్గుతున్నాయన్నారు. వ్యవసాయ కార్మికుల ఆర్థిక, సామాజిక భద్రత కోసం, ఆహార భద్రత కోసం ఎటువంటి చర్యలూ లేవన్నారు. సంక్షేమం మాటల్లో తప్ప ఆచరణలో లేదన్నారు. పేదరిక నిర్మూలన, నిరక్షరాస్యత, విద్య, వైద్యం, పౌష్టికాహార లోపం వంటి అంశాలను అధిగమించేందుకు నిధుల కేటాయింపులు తగ్గుతున్నాయన్నారు. ఫలితంగా పిల్లలు, మహిళల్లో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ప్రధాని మోడీ ఇతర దేశాల్లో రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆపుతామని,, పరిష్కరిస్తామని గొప్పలు చెప్పుకుంటున్నారని.. ఆహారభద్రతలో దేశం 141వ స్థానంలో ఉందనే విషయాన్ని ముందు ఆయన గుర్తించాలన్నారు. చివరికి జనగణన కూడా చేయలేని స్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. యూపిఏ హయాంలో వామపక్షాల మద్దతుతో తెచ్చిన ఉపాధి హామీ పథకాన్ని కూడా నిర్వీర్యం చేస్తున్నారన్నారు. కనీస వేతనాలు, పనిదినాల కోసం పోరాడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. నిధుల కేటాయింపులు సరిగా లేవన్నారు. ఇక్కడ కనీస వేతనం రూ.350 కూడా లేదన్నారు. కేరళలో రూ.600 దాకా ఇస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితులు మారిపోతున్నాయన్నారు. వ్యవసాయ రంగంలో సంక్షోభం కారణంగా ఆ రంగాన్ని వదిలి ఇతర రంగాలకు పోతున్నారని, అదే క్రమంలో వ్యవసాయ కూలీలు కూడా ఇతర పనులు చేసుకుంటున్నారన్నారు. వలసలు అనివార్యమవుతున్నాయన్నారు. ఈ పరిస్థితులను అధ్యయనం చేయాలన్నారు. ఇక రాజకీయంగానూ బిజెపి తన మతోన్మాద ఎజెండాను అమలు చేస్తోందన్నారు. ముస్లిములను వేరు చేసేందుకు పార్లమెంటులో ఉమ్మడి పౌరసత్వ బిల్లులు ప్రవేశపెట్టిందన్నారు. కులాన్ని ఆయుధంగా పెట్టుకొని మానవులను చీల్చుతున్నారన్నారు. వీటికి అడ్డుకట్ట వేయాలన్నారు. దేశంలో దళిత, గిరిజనులపైనా దాడులు పెరిగాయన్నారు. రోజురోజుకూ వారిపై అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డబ్బు రాజకీయాలు బాగా ముందుకు వచ్చాయన్నారు. దేశంలో సంపన్నులైన ఎంపీలు ఏపీ నుంచే ఢిల్లీకి వచ్చారన్నారు. సంపన్నులైన ఎంపీలు, భూమి లేని పేదలు ఏపీలోనే ఎక్కువగా ఉన్నారని విశ్లేషించారు. చంద్రబాబు ధనవంతులను ఎంపిక చేసి ఎన్నికల్లో పోటీ చేయించారన్నారు. వాళ్లు గెలిచాక జనం సేవ చేయకుండా వారి వ్యాపారాలు చూసుకుంటున్నారన్నారు. నూతన ఆర్థిక విధానాల వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతిందన్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు భూమి ఉంటేనే ఆర్థికంగా ఎదుగుతారన్నారు. వీటన్నింటికీ పోరాటాలే శరణ్యమన్నారు. ఆర్థిక, సామాజిక భద్రతకు, ఉపాధి, వేతనాలు, భూమి, ఇతర సౌకర్యాల కోసం వ్యవసాయ కార్మిక సంఘం పేదల పక్షాన నిలబడి పోరాటాలు చేయాలన్నారు.

సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు అధ్యక్షత వహించారు. వేదికపై సంఘం జా తీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, రైతుసంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు జాలా అంజ య్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల ఆంజనేయులు, సిఐటియు నాయకులు సయ్యద్ హనీఫ్ పాల్గొన్నారు.

గిడుగు రామమూర్తికి ఘన నివాళి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

తెలుగు భాషను వాడుక భాషగా వినియోగించేందుకు కృషి చేసిన వ్యవహారిక ఉద్యమ నేత గిడుగు రామమూర్తికి పలువురు అధ్యాపకులు ఘన నివాళులు అర్పించారు. స్థానిక మంగమూరు రోడ్డు ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకంలో భాగంగా గురువారం మాతృ భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎన్ఎన్ డిగ్రీ కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ వై.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రాంధిక భాష సుడిగుండంలో చిక్కుకున్న తెలుగు భాషను వాడుక భాషగా వినియోగించేందుకు కృషి చేసిన గిడుగు రామమూర్తి పంతులు చిరస్మరణీయులన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎన్ ప్రోగ్రాం ఆఫీసర్స్ టి.రాజేంద్ర బాబు, టి.రాజశేఖర్ రెడ్డి, ఎస్‌కె నిరోషా, పద్మ, అధ్యాపకులు వై.పూర్ణచంద్రరావు డి.హనోక్, ఆర్.జోసఫ్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి

సీఐ సురేష్‌ని కలిసిన ఉద్యోగ సంఘం నాయకులు

ప్రజాశక్తి - గిద్దలూరు

గిద్దలూరు అర్బన్ నూతన సీఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన కె.సురేష్‌ను నియోజకవర్గ యాదవ ఉద్యోగ సంఘ నాయకులు కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ పట్టణంలో శాంతి, భద్రతలను పర్యవేక్షిస్తూ ప్రజల మన్ననలను పొందాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మొర్రి పిచ్చయ్య యాదవ్, రాష్ట్ర యాదవ సంఘ నాయకులు ఒ.వెంకటయ్య యాదవ్, ట్రెజరర్ పోలయ్య యాదవ్, గిద్దలూరు అధ్యక్షుడు రమణయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చేనేతల సమస్యల పరిష్కారంపై దృష్టి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చీరాల మండలంలోని చేనేతల సమస్యల పరిష్కారంపై అధికారులు దష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చెప్పారు. చీరాల మండలం దేవాంగపురి, నిరీక్షణనగర్ గ్రామాలలోని చేనేతల స్థితిగతులపై అనుబంధశాఖల అధికారు లతో గురువారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమీక్ష నిర్వహించారు. చేనేత వత్తిదారులకు అవసరమైన నూలు సరిపడా అందించాలని కలెక్టర్ తెలిపారు. ఇటీవల ఆ గ్రామంలో నిర్వహించిన సర్వేలో గుర్తిం చిన సమస్యలన్నింటినీ పరిష్కరించాలని చెప్పారు. 250 మందికి పింఛన్లు ఇవ్వాలని, అర్హులైన 183 మందికి ఇంటి నివేశన స్థలాలు సిద్ధం చేయాల న్నారు. 4.8 కిలోమీటర్ల మేర సిసి రోడ్లు నిర్మించా లన్నారు. రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరు చేసి వారి ఆర్థిక అభివద్ధికి తోడ్పాటునందించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, జిల్లా చేనేత జౌళి సంక్షేమ శాఖ అధికారి రాజవర్ధన్, ఆర్డీవోలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:257/2023

మల్లెల నరసింహం ... వాది

వర్సెస్

గురిజాల చిన దానియల్ ... ప్రతివాది

To,

గురజాల చిన దానియల్ , తండ్రి యేసు,
బుచ్చనపాలెం గ్రామం, పొదిలి మండలం,
ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబరు వాది దావా ప్రామిసరీ నోటు పరిహారమును రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి నీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము తేదీ: 18-09-2024నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం.10:30 నిమిషములకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున దావానుతీర్మానించబడును తెలుసుకొనవలయును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 18-09-2024 ఇట్లు

తాటికొండ రామ మోహన్‌రావు,
వాది తరపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9885636729.

మహారాజశ్రీ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No: 68,69/2023

ఇన్

OS No: 959/21

Between

కట్టా మాచమ్మ మరియు కొమ్మాలపాటి వెంకట నాగ సీతాలక్ష్మి: డోర్ నెంబర్ 4/77B: చీర్వానుప్పలపాడు గ్రామం నాగులుప్పలపాడు మండలం ప్రకాశం జిల్లా
...... పిటిషనర్లు

వర్సెస్

అప్పల రాజశేఖర్, అప్పల మహేష్ తండ్రి చంద్రరావు (లేటు) చీర్వానుప్పలపాడు గ్రామం నాగులుప్పలపాడు మండలం ప్రకాశం జిల్లా
....రెస్పాండెంట్లు

పై నెంబరు దావా యందు కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు కనుక మీకు నోటీసు జారీ నిమిత్తం కోర్టు వారు తేది 30-09-2024 కీ వాయిదా వేసి యున్నారు కావున ఆ రోజున మీరు స్వయంగా గాని లేదా మీ లాయర్ గారి ద్వారా గాని ఉదయం గం 10:30 నిమిషాలకి హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

PVR.రాఘవరావు
B.బాలాజీ సింగ్
న్యాయవాదులు,
ఒంగోలు, ప్రకాశం జిల్లా

మట్టిగుంటలో దాహం కేకలు

- పట్టించుకోని అధికారులు
- తాగునీటి కోసం ప్రజల ఇక్కట్లు
- ట్యాంకర్ల ద్వారా దాహార్తి తీర్చుతున్న దాతలు



ట్యాంకర్ వద్ద నీరు పట్టుకుంటున్న మహిళలు

ప్రజాశక్తి నాగులుప్పలపాడు

మరో రెండు రోజుల్లో ఆగస్టు నెల ముగియనుంది. అయినప్పటికీ చినుకు జాడ కనిపించడం లేదు. దీంతో గ్రామాల్లో చెరువులు అడుగంటాయి. ఓవర్ హెడ్ ట్యాంకులకు నీరందడం లేదు. కుళాయిల ద్వారా నీటి సరఫరా జరగడం లేదు. దీంతో మండల పరిధిలోని మట్టిగుంట గ్రామంలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. రోజువారీ వాడకం నీటికి కూడా ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. తాగునీటి చెరువు పూర్తిగా ఎండిపోయింది. కొద్దిపాటి నీరు కూడా కలుషితమై దుర్వాసన వెదజల్లుతోంది. దాంతో ఓవర్ హెడ్ ట్యాంకు నీరు అందని పరిస్థితి నెలకొంది. రోజు వారీ వాడకం నీరుకు కూడ ఇబ్బందులు తప్పడం లేదు. బావుల వద్దకు వెళ్లి బిందెలతో నీరు తెచ్చుకొని రోజు వారీ కార్యక్రమాలకు వినియోగించు కుంటున్నారు. ఆర్ఒ ప్లాంట్ వద్ద నీటి కొనుగోలు చేసి తెచ్చుకొని తమ దాహార్తి తీర్చుకుంటున్నారు. మూగ జీవాలకు తాగునీటి సమస్య జటిలంగా మారింది. కూలి పనులకు వెళ్లి వచ్చే ఎస్సి, ఎస్‌టి కాలనీ వాసులు నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు దాతలు దయతలిచి ట్యాంకర్ల ద్వారా ప్రతి కుటుంబానికి నాలుగు బిందెలు వంతున సరఫరా చేస్తున్నారు. వాటిని పొదుపుగా వినియోగించుకుంటూ తాగు నీటి అవసరాలు తీర్చుకుంటున్నారు. కొందరు గ్రామంలోని బావుల వద్ద నుంచి నీరు తెచ్చుకుంటున్నారు. వృద్ధ దంపతులు నీటి కోసం అనేక అవస్థలు పడుతున్నారు. ఈదుమూడి, ముప్పాళ్ల గ్రామాల్లోనూ చెరువులు అడుగంటడంతో తాగునీటి కోసం ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొమ్మమూరు కాలువల ద్వారా చెరువులను నింపి తాగునీరు అవసరాలు తీర్చాల్సిన ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి తమ దాహార్తి తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.



శంకుస్థాపనలో ఐటిసి ప్రతినిధులు, స్థానిక నాయకులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - మద్దిపాడు

మండలపరిధిలోని బసవన్నపాలెం గ్రామంలో ఐటిసి వారి సహకారంతో ఊరచెరువు అభివద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు, ఐటిసి ప్రతినిధులు శివకుమార్, ధనుంజయ, సర్పంచి రావి అరుణ, నాయకులు మండవ రంగారావు, అబ్బూరి శేషగిరిరావు, మండవ గోవిందరాజులు, మండవ రకయ్యగారి శ్రీను, నల్లూరి కష్ణారావు, మన్నే హనుమంతరావు, మండవ హరిశ్చంద్ర ప్రసాదు, నల్లూరి వెంకట రావు, ఆర్ల రామంజనేయ ప్రసాదు, కోవి శ్రీనివాసరావు, ఉపసర్పంచి సుంకర శ్రీనివాసరావు, మండవ లక్ష్మీ నారాయణ, చుంచు ఆంజనేయులు, కోమటినేని శ్రీను, మండవ నర్మద, మండవ రామమూర్తి, మండవ రమేష్, పైనీడి సాయి, ఎం. ప్రసన్న పాల్గొన్నారు

విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి-టంగుటూరు : స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎఐఎంఎల్ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుచున్న విద్యార్థులకు బహుళ జాతి కంపెనీల్లో ఇంటర్వ్యూల్లో పట్టు ఎలా సాధించాలి, వివిధ రకాల మెళకువలను ఎలా పెంపొందించుకోవాలనే అంశంపై గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో 2020-24 బ్యాచ్ కు చెందిన రాజుపాలెం ఉమా శకుంతల ఎఐఎంఎల్ విభాగంలో బిటెక్ ప్రోగ్రామ్ చదివారు. ప్రస్తుతం ఎక్సెంచర్ అనే బహుళ జాతి కంపెనీలో స్టాఫ్‌వేర్‌గా ఉద్యోగం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉమా శకుంతల బహుళ జాతి కంపెనీల ఇంటర్వ్యూలో విజయం సాధించడం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివికె.మూర్తి, ఎఐఎంఎల్ విబాగాధిపతి షేక్ హీనా కౌశర్, ప్రోగ్రామ్ డిపార్టుమెంట్ ఆలమ్ని కోఆర్డినేటర్ అరుణ పాల్గొన్నారు.

టిఫిన్ దుకాణం దగ్ధం

ప్రజాశక్తి-దర్శి

గ్యాస్ సిలిండర్ పేలి మంటలు చెలరేగిన ఘటనలో ఓ టిఫిన్ దుకాణం దగ్ధమైంది. ఈ ఘటన మండల పరిధిలోని వెంకటాచలం పల్లెలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక కేంద్రం సిబ్బంది జాలయ్య, సురేష్, రత్నం ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో రెండు లక్షల మేర నష్టం వాటిల్లినట్లు దుకాణం యజమాని శారద తెలిపారు.

పాకల జిల్లా పరిషత్ ఉన్నత పారశాలకు

స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెంట్ అవార్డు




సన్మానం అందుకుంటున్న హజరత్తయ్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాకల జిల్లా పరిషత్ ఉన్నత పారశాల స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెంట్ అవార్డు 2023-24కు ఎంపికైనట్లు ఆపారశాల ప్రధానో పాధ్యాయులు డివిఎస్.ప్రసాద్ తెలిపారు. క్రీడలలో ప్రతిభ కనబరిచిన పారశాలలకు ఈ అవార్డు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత విద్యా సంవత్సరంలో క్రీడాకారులు చూపిన ప్రతిభ ఆధారంగా ఐదు పారశాలలను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. అందులో పాకల పారశాల ఒకటని ఆయన తెలిపారు. గత మూడు సంవత్సరాల్లో రెండుసార్లు పాకల పారశాల ఈ అవార్డుకు ఎంపిక కావడం వ్యాయామ ఉపాధ్యాయుడు హజరత్తయ్య నిబద్ధతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయుడు హజరత్తయ్యను అభినం దించారు. ఈ సందర్భంగా హజరత్తయ్య మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను పెంచినట్లు తెలిపారు. క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా శిక్షణ ఇస్తానని ఆయన తెలిపారు.

నీరు రాక.. సాగు సాగక..

ఆందోళనలో రైతులు



సాగుకు నోచని భూములు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రైతే దేశానికి వెన్నెముక. రైతే రాజు. రైతు లేనిదే రాజ్యం లేదని, ఇది రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న పాలకులు మన రాష్ట్రంలో వర్షాలు కురవక పోయినా వానదేవుడు కరుణించక పోయిన ప్రక్క రాష్ట్రాలలో కురిసిన వర్షాలకు ఇప్పటికే రెండుసార్లు శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు నీరు వదులుతున్నారు. అయినప్పటికీ ఇంతవరకు సాగర్ ఆయకట్టు పరిధిలోని చెరువులను నింపలేదు. రైతుల కళ్లల్లో ఆనందాన్ని చూడాలని పాలకులు ప్రభుత్వం ఆలోచించక పోవడంపై ప్రజల విస్మయానికి గురవుతున్నారు. త్రిపురాంతకం మండలంలోని సాగరు ఆయకట్టు పరిధిలో 12 వేల ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగు చేస్తారు. ఐదు వేల ఎకరం మాగాణి, ఏడు వేల ఎకరాలు మెట్టు పంటలు సాగు చేస్తారు. ఖరీఫ్‌లో 500 ఎకరాల్లో మాగాణి సాగు చేశారు. 2,000 ఎకరాల్లో మెట్ట పంటలు వేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీరు పుష్కలంగా ఉన్న ఆయకట్టు రైతాంగానికి సాగునీరు అందించలేదు. దీని బట్టి ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి తేటతెల్ల మవుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరుతున్నారు. వెంటనే సాగర్ నీటిని విడుదల చేయాలని. లేదంటే వ్యవసాయం సంక్షోభంలో కూరుకు పోతుందని రైతులు వాపోతున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

పశువైద్యాధికారి డాక్టర్ అశోక్‌కుమార్



మాట్లాడుతున్న డాక్టర్ అశోక్‌కుమార్

ప్రజాశక్తి-మార్కాపురం

పశువుల్లోనూ సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయని, సీజనల్ వ్యాధుల పట్ల పశు పోషకులు జాగ్రత్తగా ఉండాలని పశు వైద్యాధికారి డాక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. మండలంలోని దరిమడుగు గ్రామంలో పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ పశువులకు గాలికుంటు, బ్రోసిల్లో సిస్ లాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ జబ్బులు రాకుండా ముందుస్తుగానే టీకాలు వేయించాలన్నారు. పశువులకు తాగునీరు, మేత విషయాలలో జాగ్రత్తలు పాటిం చాలన్నారు. ఇటీవల కాలంలో దరిమడుగు గ్రామంలో పశువుల మరణాలు ఎక్కువగా సంభవించాయన్నారు. రెస్టారెంట్లలో వ్యర్థ పదార్థాలను తీసుకొని పశువుల తాగునీటిలో కలపడంతో ఈ మరణాలు సంభవిస్తున్నట్లు తెలిపారు. వ్యర్థ పదార్థాల నీటిని తాగడం వల్ల జీర్ణశక్తి తగ్గిపోతుందని, గ్యాస్టిక్ లాంటి సమస్యలు వస్తాయన్నారు. పశువులు ఆరోగ్యంగా ఉండేందుకు పాటించాల్సిన పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి, ఇడుపూరు గ్రామీణ పశు వైద్యశాల జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పి.అనిత, రైతు సేవ సంఘం యానిమల్ హస్బెండ్ అసిస్టెంట్ వి.అనిల్ నాయక్, పశు పోషకులు పాల్గొన్నారు.

పెట్రేగుతున్న ఇసుక మాఫియా



ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్

ప్రజాశక్తి- జరుగుమల్లి

ఇసుక మాఫియా పెట్రేగి పోతోంది. అక్రమంగా ఇసుక తరలించి తమ జేబులు నింపు కుంటున్నారు. మండల పరిధిలోని చింతలపాలెం వద్ద పాలేరు నది నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు. రాత్రింభవళ్లు అనే తేడా లేకుండా ఇసుక తరలిస్తున్నారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్‌పి దామోదర్ ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని పదేపదే చెబుతున్నారు. అయినప్పటికీ అక్రమార్కులు ఇసుకను తరలిస్తున్నారు. పాలేరు నది నుంచి టంగుటూరు, శింగరాయకొండ ఒంగోలు మండలాలకు పెద్ద ఎత్తున ఇసుక తరలిస్తున్నారు. జరుగుమల్లి తహాశీల్దారు కార్యాలయం , మండల పరిషత్ కార్యాలయం, పోలీసుస్టేషన్ ముందు నుంచి పెద్ద ఎత్తున ఇసుక తరలిస్తున్నారు. అయినప్పటికీ అధికారులు స్పందించడం లేదు. అధికారులు ఇసుకాసురుల నుంచి ముడుపులు తీసుకొని పట్టించుకోవడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. అక్రమ ఇసుక తరలింపు అరికట్టాల్సిన సెబ్ అధికారులు సైతం మౌనం పాటిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

తెలుగు వారి ఘన కీర్తి 'గిడుగు'



అన్న క్యాంటిన్‌కు విరాళం అందజేస్తున్న లక్ష్మి

అన్నా క్యాంటీన్ అందరిదీ..

ప్రజాశక్తి - చీరాల

పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ అందరిదని, క్యాంటీన్ నిర్వహణకు స్వచ్ఛందంగా దాతలు సహకరించి భాగస్వాములు కావాలని ఎంఎల్‌ఎ ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్లో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నూతనంగా పున ప్రారంభించిన అన్న క్యాంటీన్‌కు సహకరించి ఎందరో పేదల ఆకలి తీరుస్తున్నారని అన్నారు. ఈసందర్భంగా అన్నా క్యాంటీన్ నిర్వహణకు బీసీ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, 5వ వార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మి రూ.25వేల నగదును ఎంఎల్‌ఎ కొండయ్యకు గురువారం అందజేశారు. ఆమెను అభినందిస్తూ సూరగాని లక్ష్మీ, నరసింహారావు దంపతులను సన్మానించారు. దాతలు సేవాభావంతో స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయం అన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్ల నిర్వహణలో భవిష్యత్తులో కూడా ఇబ్బందులు రాకుండా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లు పేదల పొట్ట కొట్టిందని ఆరోపించారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.1.50లక్షల నగదు అందజేశారు. అనంతరం తెలుగు విశ్రాంత ఉపాధ్యాయులు కాటబత్తుని కోటేశ్వరరావును సన్మానించారు. కార్యక్రమంలో వలివేటీ మురళీకృష్ణ, ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ,సెక్రెటరీ చారగుళ్ళ గురుప్రసాద్, గొడవర్తి సుధాకరరావు, అమర్నాథ్, శీరాం రమేష్, నారాయణమూర్తి, సుభాషిణి, డాక్టర్ ఐ బాబూరావు, పచ్చిపులుసు వెంకటస్వామి, సూరి సౌభాగ్యలక్ష్మి, స్వామి, డివి సురేష్, వాకింగ్ సభ్యులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



ఖోఖో క్రీడాకారుడు శివనాగిరెడ్డిని సన్మానిస్తున్న అధికారులు

ఖోఖో క్రీడాకారులకు సన్మానం

ప్రజాశక్తి - పంగులూరు

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల్లోని ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి ఖో ఖో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మేకల సీతారామరెడ్డి పూలమాల వేసి అలంకరించారు. ఖోఖో క్రీడా పోటీల్లో పంగులూరు అసోసియేషన్‌కు ప్రత్యేకతను తెచ్చేవిధంగా క్రీడాకారులు ప్రతిభను చాటారని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఖో ఖో క్రీడాకారుడు అట్ల శివనాగిరెడ్డి, జాతీయ క్రీడాకారులు ఎన్ అజీమ్, ఎస్‌కె అలీనవాజ్, కె రామ్మోహన్, ఎస్‌కె అహ్మద్, జి శివ, ఎం ఫణికుమార్, ఆర్ సూరి నాయుడు పాల్గొన్నారు. బాపట్లలో జరిగిన క్రీడా దినోత్సవంలో పంగులూరు ఎస్ఆర్ఆర్ ఖో ఖో అకాడమీ క్రీడాకారులైన అట్ల శివనాగిరెడ్డి, కె రామ్మోహన్, ఎం ఫణి కుమార్‌ను కలెక్టర్ జె వెంకట మురళి, శాసన సభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ, జాయింట్ కలెక్టర్ బి సుబ్బారావు, డిఎస్‌డిఓ పాల్ కుమార్, ఖో ఖో కోచ్ జె పాల్ సన్మానించారు. వారికి క్రీడాకారులు, రాష్ట్ర ఖో ఖో కార్యదర్శి సీతారాం డ్డి కృతజ్ఞతలు తెలిపారు.



అద్దంకిలో మహనీయుల వేషధారణలో చిన్నారులు



తెలుగు తల్లి విగ్రహంకు నివాళులు అర్పిస్తున్న కొండయ్య



విద్యార్థులకు బహుమతుల అందజేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని తిమ్మాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి, జ్ఞాన్ చందు పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్‌ఎం పి గంగాధర్ మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్సని శ్రీ కృష్ణదేవ రాయలు చెప్పిన, చెయ్యేతి జై కొట్టు తెలుగోడా, గతమెంతో ఘనకీర్తి గలవోడా అనే వేములపల్లి గీతం ఆలపించిన తెలుగువారి రోమాలు నిక్కపొడు చుకుంటా యని అన్నారు. దేశంలో 22 అధికారిక గుర్తింపు కలిగిన భాషల్లో ఒకటిగా వెలుగొందుతున్న తెలుగు భాషకు మూలం ద్రావిడ భాష అన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికారిక భాష చట్టం ద్వారా 1966లో తెలుగును రాష్ట్ర అధికారిక భాషగా ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం లోను తెలుగును అధికారిక భాషగా గుర్తించారని అన్నారు.

అద్దంకి : గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు 161వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ ప్రాథమిక పాఠశాల్లో 'తెలుగు భాషా దినోత్సవం' గురువారం ఘనంగా నిర్వహించారు. రామ్మూర్తి పంతులు చిత్రపటానికి హెచ్‌ఎం కోట అంజమ్మ పూల మాల వేసి నివాళులర్పించారు. పూర్వం పండితులకే పరిమితమైన విద్యను వాడుక భాష ద్వారా అందరికి అందుబాటులోకి తేవాలని రామ్మూర్తి పంతులు, గురజాడ అప్పారావు వంటి మహనీయులు ఎందరో కృషి చేసారని అన్నారు. మాతృ భాష తల్లి పాల వంటిదని అన్నారు. పరాయి భాష పోత పాలు వంటివని కొమరాజు లక్ష్మణరావు అన్నారని పేర్కొన్నారు. విద్యార్థులు భరతమాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, గిడుగు రామ్మూర్తి పంతులు, గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగం పంతులు, అమరజీవి పొట్టి శ్రీరాములు వేషధారణతో అలరించారు. శైలజ, జీవన జ్యోతి, శ్రీదేవి, సీతాదేవి, రేణుకాదేవి, సువర్ణలత పాల్గొన్నారు.

గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు మాతృభాష దినోత్సవం గురువారం నిర్వహించారు. ఏ జాతి ప్రజల ప్రగతికైనా మాతృభాష పునాదని, బాల్య అనుభవాలతో పెనవేసుకున్నదే అసలు, సిసలైన విద్యయని, అలాంటి తేనెలూరు తెలుగు భాషను కాదని గతంలో ఆంగ్ల భాషను ప్రోత్సహించామని, బ్రతుకు తెరువు కోసం ఆంగ్ల భాష నేర్చుకుంటే తప్పు కాదని అన్నారు. మాతృభాషను నిర్లక్ష్యం చేస్తే మన సంస్కృతిని మనమే నాశనం చేసిన వారం అవుతామని అన్నారు. కార్యక్రమంలో సృజన కార్యదర్శి కె అనిల్ కుమార్ సూరి, రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కాకర్ల వెంకటేశ్వర్లు, షేక్ మహమ్మద్ రఫీ, మల్లాది శ్రీనివాసరావు, కొల్లిపర నాగయ్య, అనంతు నాగేశ్వరరావు, లక్కరాజు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం బల్లికురవ మండలం గుంటుపల్లి ఎంపిపి స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. అధ్యక్ష, కార్యదర్శులు మద్దుమాల కోటేశ్వరరావు, మాదాల సాంబశివరావు, కోశాధికారి గరిమిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు భాషా లెస్సని, వ్యవహారిక భాష కోసం విశేష కృషి చేసిన గిడుగు రాముమ్మూర్తి పంతులు సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని మాతృభాష పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పి కోమలి, స్కూల్ విద్యా కమిటీ ఛైర్మన్ బాబు పాల్గొన్నారు.

చీరాల : తెలుగు భాషా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత మున్సిపల్ కార్యాలయం అవరణ లోని తెలుగు తల్లి విగ్రహానికి ఎంఎల్‌ఎ ఎంఎం కొండయ్య పూల మాల వేశారు. ఆనంతరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలుగు భాషా దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్సని, వ్యవహారిక భాష కోసం విశేష కృషి చేసిన గిడుగు రాము మ్మూర్తి పంతులు సేవాలను కొనియాడారు. మాతృభాష పరిరక్షణకు తెలుగు వారందరూ కృషి చేయాలని కోరారు. యువనాయకుడు గౌరి అమర్నాథ్, తెలుగుదేశం నాయకులు ఎంఆర్‌ఎఫ్ రమేష్, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి రామకృష్ణ, సెక్రటరీ సిహెచ్ గురుప్రసాద్, ట్రెజరర్ జి సుధాకర్, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

రేపల్లె : తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని డాక్టర్ నందనవనం శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో తెలుగు భాషా దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెలుగు భాష ఎంతో గొప్పదని అన్నారు. దానిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాతృభాషలో విద్యాబోధన వలన విషయ పరిజ్ఞానం పెరుగుతుందని అన్నారు. విద్యార్థులకు సులువుగా అర్థం అవుతుందని అన్నారు. భాషా సాహిత్యం మంచి ఆలోచనలను, వ్యక్తిత్వాన్ని వికసింప చేస్తాయని అన్నారు. తెలుగు భాష అంతరించి పోకుండా ఉండేవిధంగా విధానాలు అవలంబించాలని క్షుణ్ణంగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. జాతి ఉనికి చరిత్రకు ఆధారం అన్నారు. భాష ఉనికి లేనిదే జాతి ఉనికి లేదని అన్నారు. కార్యక్రమంలో నరసయ్య, తెలుగు అధ్యాపకులు భీమయ్య, వైస్ ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, డాక్టర్ పి దాసు సత్తార్ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : తెలుగు భాష దినోత్సవ, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను వెల్లటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కె అరుణ కుమారి మాట్లాడుతూ తెలుగు భాష పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అన్న పదానికి తెలుగు వారు ఎక్కడ ఉన్నా భాషను మరువరాదని తెలిపారు. విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన, పద్యాలు, పాటల పోటీలు, రామాయణం, క్విజ్, డ్రాయింగ్, సామెతల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పోటీలను తెలుగు ఉపాధ్యాయులు పీ శైలజ, వెంకటస్వామి, వ్యాయామ ఉపాధ్యాయుడు వాకా హరి ప్రసాద్ నిర్వహించారు. కార్యక్రమంలో జి మురళీ మోహన్, రెడ్డి సుధాకర్, ఎస్టేట్ బాబు, వి శ్రీనివాసరావు, శివరామ కృష్ణ. రామారావు పాల్గొన్నారు.

పర్చూరు : తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు బాషా దినోత్సవం గురువారం నిర్వహించారు. స్థానిక శాతవాహన స్కూల్ వ్యవస్థాపకులు తేళ్ల వెంకట రాము పాఠశాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గిడుగు రామ్మూర్తి గొప్ప తెలుగు కవి అని కొనియాడారు. తెలుగు భాష గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు శతకపద్య పఠన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం కె జాన్ బోసు, ఉపాధ్యాయులు కె విజయ్, టి శేషగిరిరావు, వై పోలిరెడ్డి, వి దాసు, షేక్ అప్సనాబాను, టి ఆనందకుమారి పాల్గొన్నారు. ఉప్పుటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల, ఆక్స్‌ఫర్డ్ పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పిహెచ్‌ఎస్ హెచ్‌ఎం వసుంధర దేవి, ఆక్స్‌ఫర్డ్ చైర్మన్ గోరంట్ల సుబ్బారావు, డైరెక్టర్లు లక్ష్మయ్య, సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ షాఫియా పాల్గొన్నారు.



మార్టూరులో గిడుగుకి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు



గిడుగు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు



పర్చూరులో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

క్రీడాకారులకు బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి - నగరం

స్థానిక వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల్లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల సెక్రటరీ వల్లభనేని బుచ్చయ్య చౌదరి క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు ఎంతోమంది స్టేట్, నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటుతూ కళాశాలకు పేరు, ప్రతిష్టలు తీసుకు వస్తున్నారని అన్నారు. క్రీడల వల్ల విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు.



బహుమతులు పంపిణీ చేస్తున్న వల్లభనేని బుచ్చయ్యచౌదరి

బుచ్చియ్యచౌదరి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు శారీరక, మానసిక దృఢత్వాన్ని చేకూరుస్తాయని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో బాగా రాణించాలని చెప్పారు. క్రీడాకారులకు సహాయ సహకారాలు అందించడంలో కళాశాల యాజమాన్యం ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ వి వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ పి వెంకట నారాయణ, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ అనగాని.శ్రీనివాసరావు, అడ్మినిస్ట్రేటివ్ సూపర్డెంట్ పి అమరేష్‌రెడ్డి, ఎన్‌సిసి ఆఫీసర్, వ్యాయామ అధ్యాపకులు ఊడా సాంబమూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

సాగు నీటి సంఘాలు లేనట్లేనా..?

- మూసుకుపోయిన పంట కాలువలు
- రైతులకు తప్పని ఇక్కట్లు
- పట్టించుకోని పాలకులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సాగునీరు పుష్కలంగా లభ్యమయ్యే ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుంది. పచ్చదనం పరిడవిల్లుతుంది. అన్నదాతలు ఆనందపడతాడు. ఆహార ఉత్పత్తుల దిగుబడి బాగుంటే ధరలు అదుపులో ఉంటాయి. వీటన్నింటితో ముడిపడిన సాగునీరు సక్రమంగా పొలాలకు చేరాలన్నా, ఏటా సాగు విస్తీర్ణం పెరగాలన్నా నీటి వనరుల నిర్వహణ ముఖ్యం. వీటిని నిరంతరం పర్యవేక్షించే సంఘాలు అంతకన్నా కీలకం. మరి ఆ సంఘాలు పనిచేస్తున్నాయా అంటే అసలు ఉంటే కదా అనే సమాధానం వస్తోంది. వైసిపి ప్రభుత్వ హయాంలో నీటి సంఘాల ఎన్నికలు నిర్వహించలేదు. పర్యవసానంగా నీటి వనరులు గాడి తప్పాయి. ప్రధానంగా కాలువలన్నీ పూడిక, గుర్రపు డెక్కతో నిండిపోయాయి. ఆక్రమణల కారణంగా స్వరూపమే కోల్పోయాయి. కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయడంతో సాగునీటి సంఘాలకు పూర్వ వైభవం వస్తుందని, తమ కష్టాలు చెప్పుకోవడానికి, తీర్చడానికి ఓ వ్యక్తి తమకు అందు బాటులో ఉంటాడని అన్నదాతలు ఆశాభావంతో ఉన్నారు.

పూర్వాపరాలు..

క్షేత్రస్థాయిలో పంట కాలువలు, డ్రైయిన్ల అభివృద్ధి, నీటి సరఫరా తీరుతెన్నులను పర్యవేక్షించడంతో పాటు ఆయకట్టు పరిధిలో ఏ సమస్య వచ్చినా ఆ సంఘాల ప్రతినిధులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టే వారు. ఖరీఫ్‌నకు ముందు కాలువల మరమ్మతులు , తూడు, గుర్రపు డెక్క తొలగింపు, వర్షాకాలంలో నీటిపారుదలకు అడ్డంకులు తొలగించి పొలాలు ముంపునకు గురికాకుండా చేసేవారు. రూ. 5 లక్షల లోపు పనులన్నిటినీ వారే నామినేషన్ పద్ధతిలో చేయించేవారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఆ సంఘాలు రద్దయ్యాయి. వారి స్థానంలో జలవనరుల శాఖ ఎస్ఇ, ఇఇ, డిఇ, ఎఇలు ఈ బాధ్యతలు నిర్వహించేవారు. 1997లో అప్పటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నీటి సంఘాలను ఏర్పాటు చేసింది. ఆయా కాలువల పరిధిలోని రైతులకు ఓటు హక్కు కల్పించి ఎన్నికలు నిర్వహించింది. 2015 సెప్టెంబరులో నీటి సంఘాలను నియమించింది. ఏకపక్షంగా ఈ ప్రక్రియ జరిగిందంటూ పలువురు న్యాయస్థానాలు ఆశ్రయించారు. తరువాత నుంచి నీటి సంఘాలకు ఎన్నికలూ లేవు, నియామకాలు లేవు.



కాలువలో పేరుకు పోయిన గుర్రపు డెక్క

ఇదీ స్వరూపం..

అప్పట్లో సాగునీటి సంఘాలు పక్కా ప్రణాళిక ప్రకారంగా ఏర్పడ్డాయి. తొలుత గ్రామస్థాయిలో నీటి విని యోగదారుల సంఘాలు, కొన్ని సంఘాలకు కలిపి నీటి పంపిణీ సంఘాలు, తరువాత ప్రాజెక్టు సంఘాలు ఏర్పాటయ్యాయి. వీరంతా ఆయా ప్రాంతాల అవసరాలను బట్టి నీటి పంపిణీ పరిశీలించేవారు. నీటి ఎద్దడి రాకుండా అధికారులు, రైతులతో సమన్వయ పరచుకుంటూ వెళ్లేవారు. యర్రగొండపాలెం మండలంలో మురారిపల్లి, యర్రగొండపాలెం, గంగపాలెం, అమానుగుడిపాడు, కొలుకుల, వీరభద్రాపురం, పుల్లలచెరువు మండలంలో పుల్లలచెరువు, అక్కపాలెం, సింగుపల్లి, ముటుకుల, తెల్లగట్ల, చాపలమడుగు, కొమరోలు, కుందంపల్లి, నరజాముల, మల్లాపాలెం, త్రిపురాంతకం మండలంలో త్రిపురాంతకం, సోమేపల్లి, గణపవరం, కంకణాలపల్లి, దూపాడు, మేడపి, విశ్వనాధపురం, లేళ్లపల్లి గ్రామాల్లో సాగునీటి సంఘాలున్నాయి. ఆయా గ్రామాల పరిధిలో గల నీటి సంఘాల సభ్యులు ఎప్పటికప్పుడు రైతుల ద్వారా సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేసేవారు. పంట దశలను బట్టి నీరు ఎప్పుడు ఎంత విడుదల చేయాలో పర్యవేక్షణ చేసేవారు.

అందుబాటులో ఉండేవారు

బాశం రమణారెడ్డి, రైతు



నీటి ఎద్దడి ఏర్పడినా, కాలువలు పూడిక ఏర్పడి నీటి ప్రవాహానికి ఆటంకం కలిగినా నీటి సంఘం సభ్యులు అందు బాటులో ఉండే వారు. వారి దష్టికి తీసుకెళితే జలవనరుల శాఖ అధికారుల ద్వారా పనులు చేయించేవారు. 2018 నుంచి నీటి సంఘాల ఊసే లేక నీటి ఎద్దడి ఏర్పడితే ఎవరిని అడగాలో తెలియక ఇబ్బంది పడుతున్నాం.

పాత పద్ధతి మేలు

పాశం వెంకటేశ్వర్లు, రైతు, కుందంపల్లి



గతంలో నామి నేషన్ పద్ధతిలో చేసిన పనులకు సంబంధించి రూ.20 లక్షల వరకు బిల్లులు చాలకాలం పెండింగ్‌లో ఉన్నాయి. కోర్టుకు వెళితేగాని రాలేదు. చిన్న మరమ్మతులు చేయించేందుకు రైతులు మందుకు వస్తారు. అందువల్ల మళ్లీ పాత పద్ధతిలో నీటి సంఘాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుకుంటున్నారు.

రైతులకు ఉపయోగం

సుధాకర్, జలవనరుల శాఖ ఎఇఇ, పుల్లలచెరువు



నీటి సంఘాలు ఏర్పడితే చిన్న సమస్యలు తక్షణం వారే పరిష్కరిం చుకునే అవకాశం ఉంటుంది. మేజరు సమస్యలు ఎక్కువగా ఉన్నపుడు వాటిని పరిష్కరించేందుకు సమయం సరిపోవటం లేదు. చిన్న సమస్యలపై దష్టి సారించాలంటే అలస్యమవుతోంది. ప్రభుత్వం నిర్ణయం మేరకు నీటి సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది.



ఎస్‌పికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న జంకె వెంకటరెడ్డి

ఎస్‌పిని కలిసి జంకె వెంకటరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రజాశం జిల్లా ఎస్‌పి ఎఆర్. దామోదర్‌ను వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, ఎపిఐఐసి మాజీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనల తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల అనంతరం జిల్లాలో జరుగుతున్న పరిణామాల గురించి ఎస్‌పి దామోదర్‌కు ఈ సందర్భంగా వివరించినట్లు తెలిసింది. శాంతి భద్రతలు కాపాడేలా పోలీసు శాఖ పనిచేయాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని జంకె వెంకటరెడ్డి కోరినట్లు తెలిసింది.



అవార్డు అందుకుంటున్న డాక్టర్ ఏలూరి

ఏలూరి లక్ష్మీదేవి ఛారిటబుల్ ట్రస్ట్‌కు పురస్కారం

ప్రజాశక్తి-మార్కాపురం

గత నాలుగేళ్లుగా పేదప్రజల బాగు కోసం, వారి ఆరోగ్యం కోసం కృషి చేస్తున్న ఏలూరి లక్ష్మీదేవి ఛారిటబుల్ ట్రస్ట్‌కు ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. టైమ్స్ బిజినెస్ ఎక్సలెన్స్ ఇన్ సోషల్ సర్వీస్ క్యాటగిరిలో ఈ అవార్డు లభించింది. విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో బుధవారం అవార్డు ప్రధానోత్సవం నిర్వహించారు. రాష్ట్ర మంత్రి టిజి భరత్ చేతుల మీదుగా ట్రస్టు వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ ట్రస్ట్ సేవలను గుర్తించి, అవార్డుతో సత్కరించినందుకు టైమ్స్ గ్రూప్‌కు ధన్యవాదాలు తెలిపారు. తమ మాతృమూర్తి తదనంతరం ఏర్పాటు చేసిన ఈ ట్రస్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అనే సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కరోనా సమయంలో ట్రస్ట్ ద్వారా నాలుగు రాష్ట్రాల్లో ఉచితంగా హ్యాండ్ శానిటైజర్‌తో పాటు మాస్కులు అందజేసినట్లు తెలిపారు. టస్టు ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలు, కొండలోయల్లో నివసించే పేదప్రజల సంక్షేమం, ఆరోగ్యం కోసం పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనేక సార్లు వైద్యశిబిరాలు నిర్వహించి ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేసినల్లు తెలిపారు.కాలినడకన శ్రీశైలం వెళ్లే యాత్రికులకు భోజన ఏర్పాట్లు, జ్వరం, ఒళ్ళు నొప్పులను తట్టుకునేందుకు అవసరమైన మందులు అందజేసినల్లు తెలిపారు. ప్రతిభ కలిగి ఆర్థిక స్థోమత లేని నిరుపేద విద్యార్థులకు ట్యూషన్ ఫీజు చెల్లించినట్లు తెలిపారు. పేద మహిళా గర్భిణులకు వైద్య ఖర్చులు ట్రస్ట్ ద్వారా సాయం అందించామన్నారు. విద్యా, వైద్య రంగాల్లో ఏలూరి లక్ష్మీదేవి ఛారిటబుల్ ట్రస్ట్ అందించిన అపారమైన సేవలకు 'టైమ్స్ బిజినెస్ అవార్డు' లభించినట్లు ఆయన తెలిపారు.

తాటిపర్తి సుబ్బారెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోల్ సొసైటీ సొసైటీ అధ్యక్షులు తాటిపర్తి సుబ్బారెడ్డికి పలువురు నేతలు నివాళు లర్పించారు. ఒంగోలు భాగ్యనగర్ మూడో లైన్‌లోని తాటిపర్తి సుబ్బారెడ్డి నివా సంలో గురువారం సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి చిత్రపటం వద్ద చీరాల మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకష్ణమూర్తి, పలు పార్టీలకు చెందిన నాయకులు, పుర ప్రముఖులు నివాళులర్పించారు. సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి.. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

జరుగుమల్లి ఎస్ఐగా పున్నారావు

ప్రజాశక్తి- జరుగుమల్లి



జరుగుమల్లి ఎస్ఐగా యు.పున్నారావు గరువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో జరుగుమల్లి ఎస్ఐగా పనిచేస్తున్న వి.వెంకటేశ్వరరావు ఇసుక మాఫియాతో కలిసి తన జన్మదిన వేడుకలు నిర్వహించుకున్నట్లు సామాజిక మాధ్యమాలలో పెద్దఎత్తున ప్రచారం అయ్యింది. దీంతో ఎస్ఐ వెంకటేశ్వరరావును ఎస్‌పి దామోదర్ విఆర్‌ఒ పంపారు. ఆయన స్థానంలో టంగుటూరు ఎస్ఐగా పనిచేస్తున్న యు. పున్నారావును జరుగుమల్లి ఎస్ఐగా నియమించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ఇసుక మాఫియా పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

చదువుతో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యం

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. క్రీడలతో ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణతో కూడిన జీవన విధానం కూడా అలవడుతుందన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మినీ స్టేడియంలో జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో వివిధ విభాగాలలో నిర్వహించిన క్రీడలలో విజేతలకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. వెయిట్‌లిఫ్టింగ్, బాక్సింగ్, యోగా క్రీడాకారులు వారి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ రాణిం చాలన్నారు. ఈ దిశగా వారికి అవసరమైన ప్రోత్సాహం జిల్లా యంత్రాంగం ఇస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివద్ధి అధికారి జి.రాజరాజేశ్వరి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి కుర్రా భాస్కరరావు, నవోదయ ప్రిన్సిపల్ వి.గీతాలక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, స్టెప్ సిఇఒ , మేనేజర్ శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.




భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వరరావు

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని ఈపురిపాలెం బాలికల హైస్కూల్ సిబ్బంది, విద్యార్థుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఎంఈఓ సుబ్రహ్మణ్యశ్వరావు పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన భోజనం అందిస్తుందని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని బాగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. సమావేశంలో విద్యార్థుల సమస్యలు, ఉపాధ్యాయులు పనితీరుపై కొద్దీ సేపు చర్చించారు. స్కూలుకు సంబంధించిన కార్డులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట హెచ్ఎం కె హనోరా పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న దుర్గ

ఎయిడ్స్‌పై అపోహలు వీడాలి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అపోహలు వీడాలని ఎపి ఎయిడ్స్ నియంత్రణ మండలి, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఔట్రిచ్ వర్కర్ దుర్గ తెలిపారు. హెచ్ఐవి, ఎయిడ్స్‌పై ప్రజల్లో ఉన్న అపోహలు, అనుమానాలపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ ప్రజలకు సోకకుండా నిర్మూలనకు కృషి చేయాలని అన్నారు. హెచ్ఐవి బాధితులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి ప్రజలకు అవాగాహన కల్పించాలని అన్నారు. హెచ్ఐవి బాధితులకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న వైద్య సేవల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించడానికి సదస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంగన్‌వాడి సూపర్ వైజర్ శిరీష మాట్లాడుతూ కార్యకర్తలు తమ పరిధిలోని ప్రతి ఇంటికి ఈ సమాచారం చేరవేయడం వల్ల హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ, నిర్మూలించటం సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టీఐ ఔట్రిచ్ పిఈలు ప్రమీల, రూతు, సల్మా, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



తనిఖీలు చేస్తున్న సిఐ నిమ్మగడ్డ సత్యనారాయణ

మద్యం అక్రమ విక్రయాలపై తనిఖీలు

ప్రజాశక్తి - వేటపాలెం

మద్యం అక్రమంగా విక్రయించే అనుమానితును సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. వేటపాలెం, రామన్నపేట ప్రాంతాల్లోని నాయన పల్లి, పోలేరమ్మ గుడి, రైల్వే స్టేషన్ వద్ద రావూరిపేట ప్రాంతాల్లో 12 మందిని విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వివిధ కేసులు నమోదై ఉండి మరలా అదే పని చేస్తున్నారేమోనని పరిశీలించి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసు నిఘా ఉంటుందని హెచ్చరించారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందిమళ్ల రామకోటేశ్వరరావు

ప్రజాశక్తి - ఇంకొల్లు

ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది. కావున రైతులకు ఎరువులు, యూరియా కావాలంటే కాంప్లెక్స్ ఎరువు కొనాలని పోటీ పెట్టటం వ్యాపారస్తులకు సరైనది కాదని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల రామ కోటేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని, రైతులు ఏ ఎరువు అడిగితే దాన్ని ఇచ్చేటట్లుగా నిర్ణయించిన ధరలకే కావలసినంత ఇచ్చేలా ప్రభుత్వం తగిన చర్యలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. యూరియా డిఎపి, కాంప్లెక్స్ ఎరువులు అధిక ధరలకు కాకుండా ఎంఆర్‌పి ధరలకే అమ్మేటట్లు వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టాలని కోరారు. సాగర్ కాలువ నీటి సరఫరా విషయానికి సంబంధించి ఆరుతడులకు నిరుస్తామని ప్రకటించినందని అన్నారు. వారబంది విధానం అమలు చేస్తామని అంటున్నారని అన్నారు. ఈ విధంగా వారబందీ అమలు చేస్తే చివరి భూములకు నీరు అందకుండా పొలాలు దెబ్బతినే సమస్య పొంచి ఉందని అన్నారు. సాగర్ ప్రాజెక్టుతో పాటు వివిధ ప్రాజెక్టులు పూర్తిగా నీటితో నిండి ఉన్నందున మగాణ్ణి పంట సాగుకు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతేడాది మాగాణి సాగు లేక రైతాంగం నష్టపోయారని తెలిపారు. నాగార్జునసాగర్ కుడికాలువ పరిధిలో పర్చూరు, అద్దంకి ప్రాంతాల్లో కొంత పొలం చవిటి పొలమని తెలిపారు. అది మాగాణికి తప్పితే మెట్ట పంటలకు పనికిరాని పొలమని అన్నారు. తప్పనిసరిగా మాగాణి సాగుకు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నీటిపారుదలను క్రమబద్ధంగా నడిపేందుకు అవసరమైన లస్కార్లను కోనంకి పరిధిలో నియమించుకోవాలని, కనీసం కాంట్రాక్టు పద్ధతినైన సత్వరం లస్కర్లను నియమించుకొని చివరి భూములకు నీరు అందే విధంగా చేయాలని కోరారు. లస్కర్ల ద్వారా కాల్వలో నీటి ప్రవాహాన్ని నియంత్రించాలని కోరారు.

చిట్టడవిలా సాగర్ కాల్వ గట్లు

ప్రజాశక్తి - ఇంకొల్లు

కోటపాడు సబ్ డివిజన్ పరిధిలోని నాగార్జునసాగర్ ప్రధాన కాలువ కట్టలతో పాటు, మైనర్ కాల్వ గట్లను జపాన్ తుమ్మ చెట్లు, చిల్లచెట్లతో పాటు తుత్తూరు బెండ, కాంగ్రెస్ పూలు తదితర పిచ్చి మొక్కలతో కూడి చిట్టడవులను తలపిస్తున్నాయి. సాగర్ నీరు వచ్చిన, రాకున్నా అడవి తుమ్మ చెట్లు ఏపుగా పెరిగి కట్టలపై రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నాయి. అభివృద్ధి పనులు చేపట్టవలసిన ప్రభుత్వం గాని సంబంధిత నీటిపారుదల శాఖ గాని ఈవైపు ఇప్పటికి కన్నెత్తి చూడకపోవటంతో సమస్య ముందు ఇంకా తీవ్రంకానున్నది. కోనంకి సబ్ డివిజన్ పరిధిలో కోటపాడు, పమిడిపాడు, నూతలపాడు, ద్రోణాదల, యాదనపూడి తదితర మేజర్ కాల్వలతో పాటు వివిధ మైనరు కాలువలు ఉన్నవి. ఈ మేజర్ కాల్వల పరిధిలోని వివిధ గ్రామాల్లో చివరి భూములకు నీరంధించేందుకు వివిధ మైనర్ కాలువలు ఉన్నాయి. అక్కడక్కడ అన్ని కాలువల పరిస్థితి ఇలానే ఉంది. సిబ్బంది కొరత కొంత కారణం. కోనంకి సబ్ డివిజన్ పరిధిలో దాదాపు అన్ని కాల్వలపై నీటి ప్రవాహాన్ని కాలువ గట్టులను, ఎపటి కప్పుడు నియంత్రించి పర్యవేక్షించి శుభ్రపరిచేందుకు ఏర్పాటు చేసిన లస్కర్ల వ్యవస్థలో 48మందికిపైగా లస్కర్లు సిబ్బంది అవసరం. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో రిటైర్డ్ అవ్వగా ఇప్పటికీ 18 మంది మాత్రే కొనసాగు తున్నారు. వీరు కాలువ నీటి ప్రవాహ సమయంలో ప్రధాన గేట్ల వద్ద తలుపులు మూయటం, తెరవటం తదితర విధులతోనే సమయం సరిపోతుంది. కాలువల దుస్థితికి ఇదో ప్రధాన కారణంగా అధికారులు సాకులు చూపుతున్నారు. నీటి పారుదల నియంత్రణ బోర్డు చైర్మన్‌గా కలెక్టర్‌కు, ఇరిగేషన్ శాఖ ఉన్నత అధికారులకు కాంట్రాక్టు పద్ధతిపై అవసరమైన సిబ్బందిని నియమిం చుకునే అధికారం వుంది. కనీసం అవసరమైనప్పుడైనా ప్రైవేట్ సిబ్బందిని అవసరం మేరకు నియమించుకొని వారి ద్వారా కాలువ కట్టలు శుభ్రం చేయటం, ఉపాధి హామీ పథకం కింద క్లీన్ అండ్ గ్రీన్ కిందైన తుమ్మ చెట్లను పిచ్చి చెట్లను తొలగించి శుభ్రం చేయాలని రైతులు కోరుతున్నారు. శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగులను, అవసరం మేరకు లస్కర్లు, సిబ్బందిని నియమించుకొని కొరత తీర్చి. కాల్వకట్టలు శుభ్రపరచి కనీసం నీరు వచ్చేటప్పుడైన చివరి కంఠ రైతులకు నీరు అందించాలని కోరారు. సాగర్ పరిధిలోని రైతులు కోరుతున్నారు. అరుతడి పంటలకు కాకుండా మగాణ్ణి పంటకు నీరు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.



తాటివరిపాలెం - నాగండ్ల ప్రధాన కాలువ కట్ట

తెలుగు వ్యాకరణ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్వాన్ జ్యోతి చంద్రమౌళి సౌజన్యంతో ప్రకాశం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు ఆయన రాసిన 200 తెలుగు వ్యాకరణ పుస్తకాలు గురువారం పంపిణీ చేశారు. తొలుత తెలుగు భాషోద్యమకారుడు గిడుగు రామ్మూర్తి పంతులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషకు వ్యాకరణం గుండెకాయ వంటిదని అన్నారు. విద్యార్థులు వ్యాకరణం బాగా నేర్చుకోవాలని పేర్కొన్నారు. హెచ్ఎం డోలా సువర్ణ పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులకు గురువే సర్వస్వమని పేర్కొన్నారు. గురువులను గౌరవించాలని కోరారు. రోటరీ అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ అమ్మని గౌరవించినట్లే మాతృ భాష తెలుగును గౌరవించాలని అన్నారు. విశ్రాంత ఆర్‌జెడి డాక్టర్ యు దేవపాలన మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు, గురజాడ అప్పారావు వంటి కవులు తెలుగు భాషోన్నతికీ ఎంతో కృషి చేశారని అన్నారు. గిడుగు కాదు పిడుగు రామ్మూర్తని స్లాగించారు. వారణాసి రఘురామశర్మ మాట్లాడుతూ బామ్మెరపోతన తెలుగు భాషలో రాసిన భాగవత విశిష్టిత తెలిపారు. సృజన కార్యదర్శి అనిల్ కుమార మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగులెస్స అని శ్రీకృష్ణ దేవరాయలు అన్నారని తెలిపారు. ఈసందర్భంగా హెచ్ఎం డి సువర్ణ పద్మావతి, జ్యోతి చంద్రమౌళిని సన్మానించారు. కార్యక్రమంలో రోటరీ సెక్రటరీ చుండూరి మురళీసుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మొహమ్మద్ రఫీ, కొల్లిపర నాగయ్య, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



రోటరీ సభలో మాట్లాడుతున్న జ్యోతి చంద్రమౌళి



రికార్డులు పరిశీలిస్తున్న మల్లిఖార్జునరావు

యాప్‌లో నమోదు చేయాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

మండల కేంద్రమైన యద్దనపూడి గ్రామంలోని భవిత కేంద్రాన్ని ఐఇ వింగ్ రాష్ట్ర అధికారులు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర వింగ్ అధికారి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రస్థ యాప్‌లో పిల్లల వివరాలు నమోదు చేయాలని అన్నారు. పాఠాలు టాబ్‌లో భోడించాలని అన్నారు. విద్యార్థులు నమోదు పెంచాలని సూచించారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ జ్యోత్సన, ఎంఇఒ గోపి, రజని, ఐఇఆర్‌టిలు చినకోటేశ్వరరావు, సురేఖ, ఆయా రత్న కుమారి పాల్గొన్నారు.




చెరుకుపల్లి బస్టాండ్ ఆవరణలో నిల్వ ఉన్న మురుగునీరు

వదలని మురుగుతో అవస్థలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

పట్టణంలో మురుగు నీటి సమస్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుంది. ప్రధాన రహదారిలో దశాబ్దాల క్రితం నిర్మించిన మురుగు కాలువలు సక్రమంగా లేక పరిమితికి మించిన మురుగు నీరు విడుదలతో సక్రమంగా పనిచేయక ఇళ్ల మధ్యలోనే పల్లపు ప్రాంతాల్లో నిల్వ ఉంటుంది. ఖాదర్ ఖాన్ సెంటర్ సమీపంలో, బస్టాండు ఆవరణలో చిన్నపాటి చెరువును తలపించే విధంగా మురుగు నీరు నిల్వ ఉంటుంది. సమీప ఇళ్ల వద్ద నుండి వస్తున్న మురుగు నీరు సైడ్ కాలువలు సక్రమంగా లేక బస్టాండ్ ఆవరణలోకి పారుతుంది. పందులు, దోమలకు ఆవాసంగా మారింది. ప్రస్తుతం దోమల బెడదతో పాటు జ్వరాలు ఎక్కువగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నీరు నిలబడటం వలన దుర్గంధంతో పాటు దోమలు అధికంగా వ్యాపిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీటిని సక్రమంగా తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



పర్చూరు ఎంపిడిఒ ప్రద్యుమ్నకుమార్

31న పెన్షన్ పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని 20 గ్రామ సచివాలయాల పరిధిలోని పంచాయతీల్లో పించన్ లబ్ది దారులకు ఈనెల 30న రు.3.46 కోట్లు మంజూరైనట్లు ఎంపిడిఒ ప్రద్యుమ్న కుమార్ తెలిపారు. 31న సచివాలయాల వద్ద పెన్షన్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పింఛన్ల పంపిణీపై గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ మార్గదర్శకాలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈనెల 31న తెల్లవారు జామున 5 గంటలకే పింఛన్ పంపిణీ చేయాల్సి ఉంటుందని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. పెన్షన్ పంపిణి రోజే 99 శాతం పంపిణీని పూర్తి చేయాలని పేర్కొన్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తితే మాత్రమే సెప్టెంబర్ 02నైనా అందజేయాలని తెలిపారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

విద్యార్థికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - పర్చూరు

సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో 2వ సంవత్సరం చదువుతున్న కుంచాల శ్రీఓంకార్ అనే విద్యార్థి పర్చూరు నుండి వేటపాలెం వద్ద కాలేజికి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నట్లు తెలుసుకున్న రోటరీ ప్రతినిధులు గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. బస్సు ఫీజుకు అవసరమైన రు.15వేల చెక్కును అందజేశారు. కోర్సు పూర్తయ్యే వరకు ప్రతి ఏటా క్లబ్ తరపున ఇస్తామని ప్రకటించారు. కార్యక్రమం క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణ మోహన్, కార్యదర్శి కోమటి ఆంజనేయులు, పాబోలు ఉదయభాస్కర్, పోలిసెట్టి చంద్రశేఖర్, కోటా శ్రీనివాసరావు, కాసా అశోక్, కారుమూడి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



ఇంకొల్లు సిఐని సత్కరిస్తున్న షేక్ హుస్సేన్‌సాహెబ్

సిఐని కలిసిన టిడిపి నాయకుడు

ప్రజాశక్తి - కారంచేడు

ఇంకొల్లు సర్కిల్ సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వైవి రమణయ్యను గ్రామానికి చెందిన టీడీపీ బాపట్ల పార్లమెంటు మైనారిటీ సెల్ జనరల్ సెక్రెటరీ షేక్ హుస్సేన్ సాహెబ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. కారంచేడు పోలీసు స్టేషన్‌లో సిఐ రమణయ్యను శాలువ, పూలమాలతో సత్కరించారు. పార్లమెంటు పరిధిలోని వివిధ విషయాలను సీఐతో చర్చించినట్లు తెలిపారు.

'సినీ నటి అరెస్ట్‌కు సూత్రధారి జగనే'

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ముంబై సినీ నటి మీద తప్పుడు కేసులు బనాయించి అరెస్టుకు కారకులు అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ అందుకు పాత్ర దారులైన అప్పటి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, కమిషనర్ కాంతి రాణటాటా, డిప్యూటీ కమిషనర్ విశాల గున్నిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో వైసిపి నాయకులు అడ్డు అదుపు లేకుండా వ్యవహరించారని ఆరోపించారు. తక్షణమే అరెస్ట్ చేసి బాధితురాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

పంచాయతీ రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి - భట్టిప్రోలు



పంచాయతీ రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

భట్టిప్రోలు పంచాయతీకి చెందిన రికార్డుల పరిశీలనను ప్రత్యేక బృందాలు గురువారం నుండి ప్రారంభించాయి. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఈఒపిఆర్డి ఆధ్వర్యంలో భద్రప రిచి సీలు వేసిన రికార్డులను గురువారం డిఎల్పిఒ నరసింహారావు ఆధ్వర్యంలో శీలు తీసి బృందానికి 2019-20 సంవత్సరానికి సంబంధించిన రికార్డుల పరిశీలనకై అప్పగించారు. ఐదు బృందాలుగా అధికారులు ఒక ఏడాదికి సంబం ధించిన రికార్డులను ఆయా విభాగాలను బట్టి పరిశీలన చేపట్టి క్రమంగా నమోదు చేశారు. పరిశీలన అనంతరం తిరిగి మరలా స్ట్రాంగ్ రూములో భద్రపరిచి సీల్ వేశారు. 2019 నుండి 24 వరకు సీజ్ చేసిన రికార్డులలో భాగంగా ఆ సమయంలో భట్టిప్రోలు కార్యదర్శులుగా పనిచేసిన తెనాలి వెంకటేశ్వరరావు, రామ్ కుమార్, కోటా శ్రీనివాసరావు పరిశీలన సమయంలో అందుబాటులో ఉండగా ఆ సమయంలో పనిచేసిన రాజశేఖరరెడ్డి, మల్లికార్జునరావు తోపాటు ప్రత్యేక అధికారులుగా ఉన్న అప్పటి ఎంపిడిఒ బి బాబురావు, ఈఒపిఆర్‌డి చొప్పర శేఖర్‌బాబు పరిశీలన సమయంలో శుక్రవారం హాజర య్యే అవకాశం ఉన్నట్లు తెలిసింది. మిగిలిన రికార్డుల పరిశీలన మరో 4రోజులపాటు కొనసాగనుందని అధికారులు తెలిపారు.

పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు



ఘన జీవామృతం తయారీ చూపిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులు ఉండాలని వ్యవసాయ వనరుల కేంద్రం ఎడిఎ సయ్యద్ అక్తర్ హుస్సేన్ సూచించారు. మండలంలోని అద్దేపల్లి రైతు సేవా కేంద్రంలో రైతులకు గుంటూరు ఆత్మ సౌజన్యంతో అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఎఒ గొల్లపోతు మీరయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చసిన వరి పైరులో నత్రజని, భాస్వరం, పొటాషు వంటి ఎరువులను మోతాదుకు అనుగుణంగా వినియోగించాలని అన్నారు. భూసార పరీక్షలను తప్పనిసరిగా ప్రతి రైతు చేయించుకోవాలని చెప్పారు. దానికి అనుగుణంగా వ్యవసాయ పద్ధతులు, ఎరువుల వినియోగం చేపట్టుకోవాల్సి ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ మండల సిసి గుర్రం పాండురంగారావు రైతులకు జీవామృతం, ఘన జీవామృతం వంటి ఎరువులు, పురుగు మందులు తయారు చేసే విధానాన్ని వివరించారు. ఆరోగ్య వంతమైన భూసారాన్ని పెంపొందించుకోవడానికి, ఆరోగ్యవంతమైన పంటలను పండించుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో విఎఎలు రజని, రత్న కుమార్, మైత్రి, ఆత్మ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి కమిటీ కృషి చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు



విద్యా కమిటీ చైర్మన్లకు శిక్షణ ఇస్తున్న వి సురేష్

పాఠశాల నూతన విద్యా కమిటీలు పాఠశాలల బలోపేతం, అభివృద్ధికి కృషి చేయాలని ఎంఈఓ నీలం దేవరాజ్ సూచించారు. విద్యా కమిటీ చైర్మన్లకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థుల సంఖ్యలో చేసేందుకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్ల నిర్మాణం, త్రాగునీరు పాఠశాలకు ప్రహరీ గోడల నిర్మాణాలు, తదితర అంశాలపై దృష్టి సాధించాలని అన్నారు. ఉపాధ్యాయులకు వి సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థుల సంఖ్యతో పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఎస్‌ఎంసి చైర్మన్లు ఉన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు



ఎస్‌ఐ ఎం శివయ్య

ట్రాఫిక్ సమస్య నియంత్రించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఎస్ఐ ఎం శివయ్య తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుమతి లేకుండా రెస్టారెంట్లలో మద్యం విక్రయాలు, వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రెస్టారెంట్లో మద్యం వినియో గిస్తున్నట్లు సమాచారం అందితే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడి పందాలు, జూధాలు వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠినంగా వ్యవహరించక తప్పదు అన్నారు. భట్టిప్రోలు ప్రధాన సెంటర్లో సాయంత్రం నాలుగు గంటల నుండి పాఠశాలల బస్సులు తిరిగే సమయంలో ట్రాఫిక్ ఇబ్బందు లు లేకుండా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అన్ని ప్రధాన కూడళ్లలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనునట్లు తెలిపారు.



రైతులతో మాట్లాడుతున్న ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ

కలవకూరులో పొలం బడి

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని కలవకూరులో వరి పంటలో పొలంబడి ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ విత్తన శుద్ధితోనే తెగుళ్ల నివారించుకోవచ్చని ఆయన అన్నారు. వరి ఒక కేజీ విత్తనానికి 5 గ్రాముల సుడోమోనాస్‌తో విత్తన శుద్ధి చేసుకుంటే అగ్గి తెగులు, కుళ్ల తెగుళ్ల నివారించుకోవచ్చని తెలిపారు. మంచి వ్యవసాయ పద్ధతులు పాటించి నాణ్యమైన పంటలు పండించుకోవచ్చని తెలిపారు. విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకం వలన భూమి ఆరోగ్యం, మనుష్యుల ఆరోగ్యం పాడైపోతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎఈఓ కోటేశ్వరరావు, వ్యవసాయ సహాయకులు మస్తానరావు, రైతులు పాల్గొన్నారు.



మద్యం విక్రియిస్తున్న మహిలను అరెస్టు చేసిన పోలీసులు

మద్యం అక్రమంగా విక్రయిస్తున్న మహిళ అరెస్టు

ప్రజాశక్తి - కారంచేడు

ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు అక్రమంగా మద్యం విక్రయాలపై విస్తృతంగా గురువారం దాడులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎస్ఐ వెంకటరావుకు అందిన సమాచారం మేరకు కుంకలమర్రు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్న మహిళను అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ, పోలీసు సిబ్బందితో ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో ఒక మహిళ వద్ద 9 క్వార్టర్ బాటిళ్ల అక్రమంగా నిల్వ ఉంచడాన్ని గమనించి మద్యంను స్వాధీనం చేసుకొని మహిళను అరెస్ట్ చేశారు.

మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి - చీరాల



స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో ఎస్ఐ శివకుమార్

మద్యం సీసాలను అక్రమంగా నిల్వచేసి అమ్మకాలు జరుగుతున్న స్థావరంపై ఈపురుపాలెం ఎస్ఐ శివకుమార్ తనిఖీలు చేశారు. 46 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన చీరాల మండలం వాడరేవులోని చిన్న భర్భ వద్ద గురువారం రాత్రి జరిగింది. చిన్నబరపలో అక్రమంగా మద్యం సీసాలు అమ్ముతున్నట్లు అందిన సమాచారం మేరకు సిబ్బందితో దాడులు నిర్వహించినట్లు రూరల్ ఎస్ఐ శివకుమార్ తెలిపారు. అక్రమంగా మద్యం బాటిళ్ల నిల్వచేసి అధిక ధరలకు అమ్ముతూన్నట్లు గుర్తించి మధ్యవర్తుల సమక్షంలో 30లిక్కర్ బాటిల్స్, బీర్ బాటిల్స్-16 కలిపి మొత్తం 46 మద్యం బాటిళ్ళను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు.

పదోతరగతి విద్యార్థినిపై అత్యాచారం

ప్రజాశక్తి - అద్దంకి

యువకుడు యువతిపై బెదిరింపులతో వేధిస్తూ అత్యాచారం చేసిన ఘటన బాధిత యువతి తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాలిక తల్లిదండ్రులు గురువారం పిర్యాదు చేశారు. యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రవీణ తెలిపారు. పట్టణంలోని కట్టకింద పాలెంకు చెందిన యువతి అద్దంకి మండలంలోని తిమ్మాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది. అదే పాలెంకు చెందిన యువకుడు సంపెంగుల రాజేష్ గత కొంత కాలం నుండి యువతి స్కూల్‌కి ఉదయం వెళ్ళేటప్పుడు తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చే సమయంలో దారిలో కాపు కాచి భయ పెడుతూ వేధిస్తూ కొట్టి బెదిరింపులకు గురి చేస్తూ అత్యాచారానికి పాల్పడ్డాడని పిర్యాదులో పేర్కొన్నారు. ఇంట్లో తెలిస్తే చదువు మాన్పిస్తారేమోననే భయంతో యువతి బాధపడుతూ చివరికి వేధింపులు తట్టుకోలేక తల్లి, దండ్రులకు జరిగిన విషయం తెలియజేశారు. బాధితురాలి తల్లిదండ్రులు యువకుడు తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని చెప్పినప్పటికీ లాభం లేకపోవడంతో బాధితురాలు తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితురాలి తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.



గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, జేసీ

చిరస్మరణీయుడు గిడుగు రామమూర్తి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వ్యవహారిక తెలుగు భాషకు పెద్ద పీట వేసేలా కషి చేసిన గిడుగు వెంకట రామమూర్తి సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ కొనియాడారు. గిడుగు వెంకట రామమూర్తి 162వ జయంతిని పురస్కరించుకొని గురువారం ప్రకాశం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి వీరు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రాంథికంలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చిన సంస్కర్త గిడుగు వెంకటరామమూర్తి అని కొనియాడారు. వ్యవహారిక భాషా ఉద్యమానికి మూల పురుషుడని, ఆయన జయంతిని పురస్కరించుకునే తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. బహు భాషావేత్తగా, చరిత్రకారునిగా, సంఘసంస్కర్తగా గిడుగు చేసిన సేవలు చిరస్మరణీయమని వారు స్మరించుకున్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ వి.విశ్వేశ్వరరావు, డిఈఒ డి. సుభద్ర, డిప్యూటీ డిఈఒ అనితారోజ్ రాణి, కనిగిరి ఆర్డీవో జాన్ ఇర్విన్, ఇతర అధికారులు, కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



జిట్టా శ్రీనివాసరావును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

మున్సిపల్ పాఠశాలకు 'రోటరీ' చేయూత

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల రైలుపేట ఉప్పరపాలెం లోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలకు రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల మాజీ అధ్యక్షులు, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జిట్టా శ్రీనివాసరావు చేయూతనిచ్చారు. పాఠశాల రంగుల కోసం రూ.20 వేల ఖర్చుతో పెయింట్స్ వేయించారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల అధ్యక్షులు కోళ్లపూడి ఉపేంద్ర గుప్తా, కార్యదర్శి వేజెండ్ల శ్రీనివాసరావు సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురం వెంకట సాంబశివరావు, బాపట్ల ఎన్జీవోస్ అసోసియేషన్ కోశాధికారి పానకాల రాయుడు, రోటరీ క్లబ్ సభ్యుల సమక్షంలో ముఖ్య దాత జిట్టా శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ వైస్ చైర్మన్ నాగ ప్రసన్న, ఉపాధ్యాయులు షేక్ రఫీ, బాపట్ల ఎన్జీవోస్ అసోసియేషన్ కోశాధికారి పానకాల రాయుడు, రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల సీనియర్ సభ్యులు ఏలూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక స్థైర్యం..: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

క్రీడలతో విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు మానసికస్థైర్యం పెరుగుతుందని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. బాపట్ల మున్సిపల్ పాఠశాల నుంచి పాత బస్టాండ్, గడియార స్తంభం, అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ సాగింది. అనంతరం గడియార స్తంభం, రైల్వే స్టేషన్ మీదుగా బాపట్ల మండల తహసిల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో అగ్రభాగాన జిల్లా కలెక్టర్ వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో జి.రవీందర్ ఉండగా విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగారు. ముందుగా హాకీ క్రీడాకారుడు కీర్తిశేషులు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి కలెక్టర్, శాసనసభ్యులు పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. ఆరోగ్యంగా ఉండటానికి నిరంతరం వ్యాయామం, క్రీడలలో పాల్గొంటామని విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో కోకో క్రీడలో బంగారు పతకం సాధించిన ఏ శివనాగిరెడ్డి, జాతీయస్థాయిలో కోకో క్రీడలో ఇత్తడి పతకం సాధించిన కె.రామ్మోహన్, జాతీయస్థాయి క్రీడలో ఇత్తడి పతకం కైవసం చేసుకున్న ఎం.ఫణికుమార్, సైక్లింగ్ పోటీలలో జాతీయస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన పి.అనురాధరెడ్డిలను పతకాలు, శాలువాలతో జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు సన్మానించారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. కార్యక్రమంలో చీఫ్ కోచ్ కె పాల్, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, ఆర్డిఓ జి రవీందర్, డిఈఓ నారాయణ, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, క్రీడాకారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

31న ఉదయం 5 గంటల నుంచే..

- పెన్షన్ల పంపిణీని ప్రారంభించాలి..
- కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సెప్టెంబర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఆగస్టు 31న ఉదయం ఐదు గంటలకే ప్రారంభించి.. 100 శాతం పంపిణీ చేయాలని కలెక్టర్ జె.వెంకట మురళి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి కలెక్టర్ కార్యాలయంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంపై జిల్లా అధికారులతో, ఎంపీడీవోలతో వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సెప్టెంబర్ ఒకటిన ఆదివారం అయినందున మూడో విడత పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఆగస్టు 31న జరుగుతుందన్నారు. మూడో విడత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో బాపట్ల జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. అందుకు పలు సూచనలు చేశారు. పెన్షన్ కార్యక్రమంలో పాల్గొనే అధికారులందరూ ప్రణాళికబద్ధంగా, చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. లిప్త పాటు ఆలస్యంతోనే మన కంటే పది జిల్లాలు ముందు వరుసలోకి వెళ్ళిపోతాయన్నారు. గతంలో రేపల్లె డివిజన్ బాగా వెనకబడి ఉందన్నారు. నగరం, వేమూరు, జంపని, భట్టిప్రోలు, కొల్లూరు బాగా వెనుకబడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సారి అటువంటి పొరపాట్లు చేసే ఎంపీడీవోలను ఉపేక్షించేది లేదన్నారు. సస్పెండ్ చేయటానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. పెన్షన్ పంపిణీ చేసే అధికారులందరూ తమతమ క్లస్టర్లలోని వారికి సమాచారాన్ని వ్యక్తి గతంగా తెలియజేయాలన్నారు. పెన్షన్ల పంపిణీకి ఎప్పుడు వస్తున్నారో తెలియ జేసి ఇంటి వద్ద లబ్ధిదారు ఉండేటట్లుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి.సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలు మార్చేందుకు చర్యలు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

ప్రజాశక్తి
కథనానికి స్పందన

నడిరోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చేందుకు తగు చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ ఏఈ మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సిఎస్‌పురంలో నడిరోడ్డుపై అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ప్రజాశక్తి టాబ్లాయిడ్‌లో గురువారం 'నడిరోడ్డుపై విద్యుత్ స్తంభాలు' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి విద్యుత్ శాఖ ఏఈ మోహన్‌రెడ్డి స్పందించారు. స్తంభాలు మార్చేందుకు పై అధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు. డిపార్టుమెంటు నియమ నిబంధనలను అనుసరించి సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు.